తేది: 27.02.2026

శ్రీయుత గౌరవనీయులగు E.R.C. చైర్మన్ హైదరాబాద్ వారికి.

అయ్యా!

మం॥ ఎల్లారెడ్డిపేట

విషయము:- పేరు. దాస్యపు దేవయ్య అను నేను - 4-3-2026 బహిరంగసభలో మీ నిర్ణయ ప్రకారము. కొన్ని విషయాలు మీకు అప్లికేషన్ ఇచ్చియున్నాను - దాని సెస్ అధికారులు. తప్పుడు సమాచారం ఇచ్చిన దాని గురించి. -

నా యొక్క విన్నపము ఏమనగా నేను - సభలో మాట్లాడలేని అంశాలు మీకు దరఖాస్తు చేసుకున్నాను. వాటికి. సెస్ అధికారులు తప్పుడు సమాచారము ఇచ్చినారు. అందుకని మీకు మళ్ళీ తిరిగి. దరఖాస్తు చేసుకుంటున్నాను. ఎప్పుడైన. కూడా ఇలాగే చేస్తున్నారు. ~~తి~~ సెస్ బాగుపడదు. ఏది అడిగిన సరియైన జవాబు. ఇవ్వరు. అందుకని. ఇకముందు ఇలా జరుగకూడదని మీకు విజ్ఞప్తి చేయుచున్నాను. ఇట్టి విషయములో తగు చర్య తీసుకోగలరు.

ఇట్లు.
జె. దేవయ్య
B.K.S.

నోట్:- సెస్ వారు ఇచ్చిన కాగితాలు పంపుచున్నాను పరిశీలించగలరని. విజ్ఞప్తి.

## సహకార విద్యుత్ సరఫరా సంఘం, లిమిటెడ్ ,సిరిసిల్ల

(రి.నెం.748/టి.డి)

**సిరిసిల్ల-505 301(రాజన్న సిరిసిల్ల జిల్లా)**

COMPLAINT NO.10

దరఖాస్తుదారుని పేరు మరియు వివరాలు: ద్యాప దేవయ్య,రాజన్న పేట, ఎల్లారెడ్డిపేట

విషయము: 04-03-2026 రోజు మీరు నిర్ణయించిన బహిరంగ సభలో మాట్లడాని అనుమతిని ఇవ్వగలరిని విజ్ఞప్తి చెయుచున్నాను.

సమస్య – సలహా

| క్ర.సం | విషయము | వివరణ |
|---|---|---|
| 1 | 1) సెస్ లో జరుగుచున్న సొసైటీ బైల ప్రకారముగా నడుస్తున్నదా లేక కార్పొరేషన్ లో నడుస్తున్నదా అనేది చాల అనుమానము ఉన్నది. కావున ఇట్టి విషయములు మీకు తెలియజేయుచున్నాము కాని ఇంతవరకు ఎక్కువ సమస్యలు అక్కడనే ఉన్నాయి. | 1) సెస్ సంస్థ అనునది సొసైటీ బైలా, తెలంగాణ రాష్ట్ర సహకార చట్టం -1964 & విద్యుత్ చట్టం- 2003 పరిధిలో నడుస్తుంది. |
| | 2) అబ్దుల్ బారి అను అదికారి పై మా పరిదిలో ఉన్న అంశాలు అతను ఖర్చుల విభాగాల నుండి ఎందుకు బదిలి అవలేదు. అన్ని లావదేవిలు పారదర్శకంగా ఉన్నాయని ఎవ్వరికి తెలుసు. థర్డ్ పార్టీ అడిట్ ఎందుకు లెదు. పుర్తిగా టెక్నిక్ లు సబ్జెక్ట్ అయిన ఎ ఆర్ ఆర్ ని తన వద్ద ఎందుకు ఉంచుకున్నాడు (జమకర్చులు ఇతర అధికారులకు తెలకుండ ఉంచుటకు గల విషయము ఏమిటి.... | 2) అబ్దుల్ బారిని 2003లోనే జమ ఖర్చుల విభాగం నుండి బదిలి చేయడం జరిగినది. థర్డ్ పార్టీ ఆడిట్ కూడా జరుగుతుంది. |
| | 3) సెస్ నిర్వహణ అతన్ని ఇతర మండలాలకు ఎందు బదిలి చేయుటలేదు మరియు ఆ సెక్షన్ పనులకు మరొకరి ఎందుకు కేటాయించలేదు. ఇది పూర్తిగా సెస్ పరిపాలన అదికారులు అతని అవినీతి బయటకు రాకుండ సహకరిస్తుంది. అని మా అనుమానం కావున అ ఆధికారిని వెంటనే బెదిలిచెస్తు అతను చేసిన లావదేవిలపై పూర్తిగా దర్యప్తు చెయించగలరని మనవి. | 3) ఏ ఉద్యోగి సేవలను ఎక్కడ వినియోగించుకోవాలి అనునది పూర్తిగా సంస్థ యొక్క అంతర్గత నిర్వహణకు సంబంధించిన విషయం. |
| | 4) సెస్ లో ముఖ్యముగా రాజేందర్ అనే అదికారి | 4) వీరి అవినీతి అక్రమాలపై మీ వద్ద |

| | | |
|---|---|---|
| | కూడ వీరు ఇద్దరు కలసి ఉద్యోగాలు ఇచ్చుటకు గాను అనేక డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇవ్వడము మరియు వీళ్ళు ఇద్దరు చాల అక్రమాలు చెస్తున్నారు. అందుకని విరిపై ఈ.డి. తో విచారణ జరిపించాలి. చెయుచున్నాము. మిమ్మల్ని విజ్ఞప్తి చేయుచున్నాము. | ఏమైనా సాక్షాధారాలు ఉంటే మాకు సమర్పించినచో దానిపై విచారణ చేపట్టబడును. |
| | 5) సెస్ కాలిపోయినాది దీని మీద ఇంతవరకు ఎలాంటి సమాచారము గాని ఎలాంటి చర్యలు లేవు. కావున ముఖ్యముగా తగు చర్య తీసుకోవాలి. | 5) ఇట్టి విషయంలో APTS వారికి విచారణ చేసి, నివేదిక ఇవ్వమని కోరడమైనది నివేదిక వచ్చిన తర్వాత తగు చర్యలు తీసుకోబడును. |
| | 6) సెస్ లో అనేక అక్రమాలు ఉన్నాయి వాటిని అన్ని విధాలుగా పరిశీలన జరిపి ఇట్టి సెస్ ను NPDCL లో కలపాలి అనేక నష్టాలలో ఉన్నది అందుకని........ | 6) సెస్ లో అనేక అక్రమాలు ఉన్నాయని ఎలాంటి సాక్షాధారాలు లేకుండా ఆరోపించడం ఆక్షేపనియం. ఏమైనా సాక్షాధారాలు ఉంటే, అవి మాకు అందజేసినచో దానిపై విచారణ చేపడతాం. సెస్ సంస్థ అనునది 55 సంవత్సరాల నుండి తమ వినియోగదారులకు లాభనష్టాలతో సంబంధం లేకుండా సమర్ధవంతంగా సేవలందిస్తుంది. సెస్ సంస్థ ను కొనసాగించడం లేదా విలీనం చేయడం అనేది రాష్ట్ర ప్రభుత్వ పాలిసీ నిర్ణయం |
| | 7) నాణ్యమైన విద్యలేని ఉద్యోగాలు మరియు తప్పు సర్టిఫికెట్ ఉన్నాయి. ఇవి అన్ని కూడ ప్రభుత్వ నిబందనల ప్రకారము తగు చర్యలు తీసుకొగలరని మీతో మనవి చేయుచున్నాము. మీకు ప్రణామములు........ | 7) నాణ్యమైన విద్య లేని ఉద్యోగాలు అనునది అసంబంధమైన ఆరోపణ. ఏమైనా తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన ఉద్యోగులు ఉంటే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడును. |

పరిపాలనా సంచాలకులు 24/02/26

సెస్ లి॥ సిరిసిల్ల

# సహకార విద్యుత్ సరఫరా సంఘం, లిమిటెడ్ ,సిరిసిల్ల
(రి.నెం.748/టి.డి)
సిరిసిల్ల-505 301(రాజన్న సిరిసిల్ల జిల్లా)

COMPLAINT NO.10

దరఖాస్తుదారుని పేరు మరియు వివరాలు: డి . దేవయ్య, భారతీయ కిసాన్ సంగ్ .

విషయము: ఎల్లారెడ్డిపేట శివారులో లక్ష్మీదేవి కేశవ పెరుమండ్ల గుట్ట దగ్గర గల ఒక ట్రాన్స్ఫారం అక్రమ కనెక్షన్ పెట్టి గత సంవత్సరం నుండి బండరాళ్లు కట్ చేయడానికి ఉపయోగిస్తున్నగాని సెస్ సిబ్బంది చూసి చూడనట్టు ఉండి సెస్ కు నష్టం జరుగుచున్న దాని గురించి.

సమస్య – సలహా

| క్ర.సం | విషయము | వివరణ |
|---|---|---|
| 1 | పై విషయం పురస్కరించుకొని ఎల్లారెడ్డిపేట శివారులో లక్ష్మీదేవి కేశవ పెరుమాండ్ల గుట్ట దగ్గర గల ఒక ట్రాన్స్ఫార్మర్ కు ఎలాంటి అనుమతి లేకుండా ట్రాన్స్ఫారం వరకు డైరెక్టుగా కనెక్షన్ పెట్టుకొని కొంతకాలంగా బండలు కట్ చేసి యంత్రాలు వాడుకుంటూ కట్ రాళ్లు అమ్ముకుంటున్నారు. అయినప్పటికీ ఎల్లారెడ్డిపేట స్థానిక లైన్మెన్ మరియు లైన్ ఇన్ స్పెక్టర్ మాముల్లు తీసుకొని చూసి చూడనట్టు ప్రవర్తిస్తున్నారు. అట్టి విషయము కొద్ది రోజుల క్రితం పేపర్లో ప్రకటన వచ్చిన సందర్భంలో సెస్ అధికారులు తగిన నిర్ణయం తీసుకోకుండా ఆసామాసిగా తీసుకున్నారని తెలియదు. ఆ తర్వాత మాకెందుకని విజిలెన్స్ వారితో నామమాత్రం వారి ఇష్టానుసారంగా 1730 రూ. జరిమాన వేసినారు. అది ఏ పద్ధతి ప్రకారం వేసినారు ఆ పని ముగింపు అనే విధానముగా జరుగుచున్నది. ఇట్టి విషయము పేపరులో వచ్చేవరకు కూడా లైన్మెన్ గా ఉన్న లైన్ ఇన్ స్పెక్టర్ కు ఎందుకు బయటకు తీసుకోలేదు. దీనికి అండగా చైర్మన్ మరియు డైరెక్టర్లకు మద్దతు ఉన్నదా మరి వారు ఎందుకు చర్య తీసుకోలేదు . కావున ఇలాంటి తప్పిదాలు చాలా ఉన్నాయి ఈ పరిస్థితులో దయచేసి ఉన్నది ఉన్నట్టు పరిశీలించి వినియోగదారులకు న్యాయం చేయగలరని ఆశిస్తున్నాను . ఉద్యోగులు తప్పు చేసిన ఎవ్వరు పట్టించుకోరు. ఈసెస్ లో అనేక విధముగా అక్రమాలు జరుగుతున్నాయి చట్టపరమైన చర్య తీసుకోగలరని విజ్ఞప్తి. | A) క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తగు చర్య తీసుకోగలము.<br><br>b) GTCS నిబంధనల ప్రకారం, DPE సెక్షన్ వారు విద్యుత్ చౌర్యం ఫిర్యాదు నమోదు చేసినారు. |

Bhagathie 24/02/2026

పరిపాలనా సంచాలకులు

సెస్ లి॥ సిరిసిల్ల